# భారత దౌత్యాధికారిణి దేవయాని ఖోబ్రగదే పైన ఆరోపణలు ఎత్తివేసిన యూఎస్ కోర్ట్

మార్చ్ 13, 2014

భారత దౌత్యాధికారిణి దేవయాని ఖోబ్రగదే పైన ఆరోపణలు యూఎస్ కోర్ట్ ఎత్తివేయడం పై వచ్చిన ప్రశ్నకు సమాధానముగా విదేశీ ప్రవక్త, ఈ క్రింది సమాధానము ఇచ్చారు:

న్యూ యార్క్ దక్షిణ జిల్లా లోని యునైటెడ్ స్టేట్స్ డిస్ట్రిక్ట్ కోర్ట్ గౌ. జడ్జ్ వారి మార్చ్ 12 రూలింగ్ మేము చూసాము. జనవరి 9 ఆరోపణలను తీసివేసి ప్రస్తుత కేసు లో ఏ అరెస్టు వారెంట్ లేకుండ చేసిన ఈ రూలింగ్ ను మేము స్వాగతిస్తున్నాము.

ఈ జడ్జ్ మెంట్ డిసెంబర్ 2013 లో జరిగిన దేవయాని ఖోబ్రగదే అరెస్టు అంగీకార యోగ్యత తో సహా కేసు లోని మెరిట్స్ ఏవి, అందరికీ తెలిసిన మా స్టాండ్ కలిపి, పరిగణన లోకి తీసుకోలేదని మేము గమనించాము.

ద్వైపాక్షిక వ్యూహాత్మక భాగస్వామ్యమునకు ఇరు పక్షాలు ఇచ్చే ప్రాముఖ్యతను చూస్తూ, ఈ విషయములో ముందు ముందు ప్రగతి అంతర్జాతీయ నిభంధనలకు మరియు సంప్రదాయాలకు అనుగుణముగా వుంటుందని ప్రభుత్వము ఆశిస్తున్నది

న్యూ ఢిల్లీ

మార్చ్ 13, 2014.